www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
సోమవారం
19 మే 2025

## విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రిజకీయాలు, సామాజిక అంశిలపై అవగాహన ఉండి.. రియగల వరికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003

# అగ్గికి ఆహుతి



## హైదరాబాద్ పాతబస్తీలో అగ్నిప్రమాదం



### 18 మంది మృతి

- మృతుల్లో 8 మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు
- పలువురికి తీవ్ర గాయాలు
- మృతులకు తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం
- కేంద్రం తరుపున రూ.2 లక్షలు
- క్షతగాత్రులకు రూ.50 వేలు
- ఆక్సిజన్ కిట్లు లేకపోవడంతో పెరిగిన ప్రమాద తీవ్రత

3లో

### మృతులు

ప్రహ్లాద్ (70)
మున్నీ (70)
రాజేందర్
మోదీ (65)
సుమిత్ర (60)
హమేయ్(7)
అభిషేక్ (31)
శీతల్ (35)
ప్రియాంశ్ (4)
ఇరాజ్ (2)
ఆరుషి (3)
రిషభ్ (4)
ప్రథమ్
(ఏడాదిన్నర)
అనుయాన్ (3)
వర్ష (35)
పంకజ్ (36)
రజినీ (32)
ఇద్దు (4)
మరొకరి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారదదేవి

త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు చేయాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన కలెక్టర్




**కలంజ్యోతి, చెన్నారావుపేట :** రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నారావుపేట, ముగ్దుంపురం , పాపయ్యపేట వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వాహకులకు తగు సూచనలు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే మిధునకు తరలించాలని కొనుగోలు కేంద్రాలలో సరిపడ గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాతావరణ మార్పు దృష్ట్యా ఆకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ధాన్యం కొనుగోలు రావాలి చేయి సందర్భంలో కేంద్రాలను నిర్వహకులు సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు ప్రతి ఒక్కరూ అప్రమత్తంతో ఉండాలన్నారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా యంత్రము తాగిన చర్యలు తీసుకుందని తెలిపారు. క్లస్టర్ అధికారులు, తాసిల్దారులు, కేంద్రాల వద్ద ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సందర్శించి డిమాండ్ కనుగుణంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**మ్యాచర్ మిషన్ పనిచేయడం లేదు : రైతులు**

మేడం మ్యాచర్ మిషన్ పనిచేయడం లేదని ఓ రైతు వేడుకోగా, కలెక్టర్ మ్యాచర్ మిషన్లను టెస్టింగ్ కు పంపించారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవి తీవ్రత నేపథ్యంలో కేంద్రాల వద్ద తాగు నీటి కల్పించాలని , వైద్య సౌకర్యాలు ఓ ఆర్ ఎస్, తదితరు మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జల్లి గ్రామ రైస్ మిల్లును తనికి చేశారు. సబ్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు. సిబ్బంది పని పేరు. తనిఖీ ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఎండ తీవ్రత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరపాల అధికారి కృష్ణయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంక్ లీ,

# మహాలక్ష్మి టింబర్ డిపో ప్రారంభం




**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసినటు వంటి గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును, మరియు మహాలక్ష్మి టింబర్ షాపును చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మనోజ్ కుమార్ , సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం అదిరెడ్డి , మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మాజీ జెడ్పిటిసి రామ్మోహన్రావు, జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి, గుర్రం వెంకన్న, నరసింహారెడ్డి , సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, తాటిపాముల జగదీశ్వర్, శ్రీనివాస్, బట్టు విజయ్, కోరేపు వెంకటేష్, కటుకూరి ప్రశాంత్, నాగులపేట సంజీవ్ , కులకాని మారుతి , కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం, మిలిటరీ శీను, నక్క అనిల్, గడి అనిల్, కటకం వినయ్ , ఎండి ఈమామ్, వీర బత్తిని ప్రసాద్, బివి రమణ, బండి రవి ,నల్లపు మల్లేశం, జాఫర్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



## చిన్నారులకు పెద్ది ఆశీర్వాదం

**కలంజ్యోతి, నర్సంపేట :** దుగ్గొండి మండలం చాపలపండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోనబోయిన సురేష్ రజిత పుత్రికలు అక్షయవైష్ణవి నూతన వస్త్ర, ఫల పుష్పములతో ఒడినింపుట వేడుకకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సుఖినే రాజేశ్వరరావు, మండల నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వధూవరులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

**కలంజ్యోతి, నర్సంపేట :** నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలయాలకు ఎమ్మెల్యే దొంది మాధవరెడ్డి హాజరయ్యారు. పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో రాజేష్, తేజస్విని వివాహం, బొద్దుల సుజాత–సుధాకర్ దంపతుల కూతురు నివేదిత నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో, సత్యం ఫంక్షన్ హాల్ లో జరిగిన మానస సతీష్ వివాహం, రాజుపేట గ్రామంలో జరిగిన నూనె ఉపేందర్ జ్యోతి దంపతుల కూతురి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను, చిన్నారులను దొంతి ఆశీర్వదించారు.



## మతిస్థిమితం లేని మహిళ తరలింపు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల కేంద్రంలోని కొత్తపేట ప్రాంతంలో తిరుగుతున్న మతిస్థిమితంలేని ఓ మహిళను పోలీసులు ఆదివారం కొండగట్టుకు తరలించారు. కొత్తపేట ప్రాంతంలో తిరుగుతూ స్థానిక బస్సు షెల్టర్ లో ఉంటున్న మహిళ పట్ల కొందరు మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే సమాచారం మేరకు ఆమెను వాహనంలో కొండగట్టుకు తరలించారు.

# అగ్నికి ఆహుతి




**కలంజ్యోతి, హైదరాబాద్ :** అమాయక ప్రాణాలు అగ్గికి ఆహుతి అయ్యాయి. నగరంలోని చార్మినార్ పరిధిలో ఘోర విషాదం చోటు చేసుకున్నది. చార్మినార్‌కు సమీపంలోని గుల్జార్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 18 మంది మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదంతో భవనంలో ఉన్న పలువురు ఊపిరి ఆడక స్పృహ కోల్పోయారు. దీంతో వారిని ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆస్పత్రులకు తరలించారు. కొందరు ఘటనాస్థలంలో.. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి అగ్నిమాపక, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ, పోలీసు సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఉన్న మరికొందరిని బయటకు తీసుకొచ్చారు. 10 అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు చేపట్టారు. గుల్జార్ హౌస్ పరిసరాల్లో దట్టంగా పొగ కమ్ముకోవడంతో శ్వాస తీసుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

### ఎలా జరిగింది?

చార్మినార్‌లోని పాతబస్తీలో చోటుచేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంపై అగ్నిమాపక శాఖ అధికారులు స్పందించారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరించారు. ఉదయం 6.16 గంటలకు చార్మినార్, గుల్జార్ హౌస్ చౌరస్తాలోని జి+2 భవనంలో మంటలు చెలరేగాయని అధికారులు చెప్పారు. సమాచారం అందిన వెంటనే మొఘల్‌పురా వాటర్ టెండర్ ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారని వెల్లడించారు. భవనంలో గ్రౌండ్ + 2 అంతస్తులు ఉన్నాయని వెల్లడించారు. కింది అంతస్తులో మంటలు చెలరేగి.. పై అంతస్తులకు వ్యాపించాయని తెలిపారు. మొదటి అంతస్తులో చిక్కుకున్న 17 మందిని అగ్నిమాపక శాఖ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారన్నారు. మొత్తం 11 ఫైర్ వాహనాలు, ఒక ఫైర్ ఫైటింగ్ రోబోట్, 17 మంది అగ్నిమాపక అధికారులు.. 70 మంది సిబ్బంది ఆపరేషన్లో పాల్గొన్నట్లు తెలిపారు. మంటలను ఆర్పడానికి మొత్తం 2 గంటల సమయం పట్టిందని అన్నారు. అధికారులు, సిబ్బంది తీవ్రంగా శ్రమించి చిక్కుకుపోయిన వారిని రక్షించారని, మంటలను అదుపులోకి తీసుకువచ్చారని చెప్పారు. దెబ్బతిన్న ఆస్తి విలువ తెలియాల్సి ఉందన్నారు.

### ఇబ్బందికరంగా మారిన రెస్క్యూ

భవనం మొదటి అంతస్తులో వ్యాపారి కుటుంబం నివాసముంటోంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో నగల దుకాణం నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల సందర్భంగా వ్యాపారి వద్దకు బంధువులు వచ్చారు. మంటలు చెలరేగడంతో ఇంట్లో పొగ కమ్ముకుంది. దాంతో ఊపిరాడక పలువురు స్పృహ తప్పి పడిపోయారు. ఘటనాస్థలికి చేరుకున్న సహాయక బృందాలు మంటలు ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాయి. కానీ, ఒకే మెట్ల మార్గం ఉండడం, అది కూడా సొరంగం మాదిరిగా ఉండడం, ఇంట్లోకి పొగ చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. నిచ్చెనలతో మొదటి అంతస్తులోకి అగ్నిమాపక సిబ్బంది వెళ్లారు. ఇంట్లోకి చేరే మార్గం లేక తలుపులు పగులగొట్టి, గోడలక రంధ్రం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్పృహ తప్పి ఉన్న పలువురిని బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని అంబులెన్స్‌లలో వివిధ ఆస్పత్రులకు తరలించారు. వారిలో కొందరు మార్గమధ్యలోనే మృతి చెందారు. ఫైర్ డీజీ నాగిరెడ్డి కూడా ఇదే విషయం స్పష్టం చేశారు. ఇరుకైన మార్గమే 18 మంది ప్రాణాలు బలిగొంది అన్నారు. బయటకే వెళ్లే మార్గం వెడల్పు కూడా ఉంటే ఇంత మంది చనిపోయే వారు కాదమో అన్నారు నాగిరెడ్డి. ప్రమాద సమయంలో బాధితులు తప్పించుకునే మార్గమే లేదన్నారు.

### ప్రమాదం బాధాకరం : సీఎం రేవంత్

అగ్ని ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 18 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబసభ్యులతో రేవంత్ ఫోన్‌లో మాట్లాడి ఓదార్చారు. మరో వైపు ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, అగ్నిమాపకశాఖ డీజీ నాగిరెడ్డి తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

### సిబ్బందికి ఆక్సిజన్ కిట్లు లేవు : కిషన్‌రెడ్డి

గుల్జార్‌హౌస్ వద్ద ఘటనా స్థలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగిందని చెప్పారు. సహాయక చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. చిన్న ప్రమాదమే అయినా.. ప్రాణ నష్టం ఎక్కువగా ఉందన్నారు. అగ్నిమాపక సిబ్బందికి ప్రభుత్వం సరైన పరికరాలు, శిక్షణ అందించాల్సి ఉన్నదని చెప్పారు. అగ్నిమాపక శాఖ సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బందికి ఆక్సిజన్ కిట్లు అందుబాటులో లేకపోవడంతో వారు ప్రమాద స్థలానికి వెళ్లేందుకు ఆలస్యమైందన్నారు. తద్వారా ప్రాణ నష్టం ఎక్కువగా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు కేంద్రం తరపున సాయం అందిస్తున్నామని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

### అగ్నిప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

భారీ అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ప్రమాదంలో 18 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు.



## లష్కర్ ఖలీద్ ఖతం!

### గుర్తు తెలియని దుండుగల దాడిలో మృతి

**ఇస్లామాబాద్ :** లష్కర్ ఎ తోయిబా ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ పాక్ లో గుర్తు తెలియని దుండగుల చేతిలో ఆదివారం హతమయ్యాడు. భారత్ లో జరిగిన పలు దాడుల్లో ఇతను ప్రధాన నిందితుడు. ఉగ్రవాదులను సరిహద్దులు దాటించడంలోనూ ఇతను కీలకపాత్ర వహించేవాడు. 2006 లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంపై దాడి చేసేందుకు కుట్ర పన్నాడు. 2001లో రాంపూర్‌లోని సీఆర్పీఎఫ్ శిబిరంపై దాడి, 2005లో బెంగళూరు దాడిలోనూ ఇతడి హస్తం ఉంది. ఖలీద్ జమాత్ ఉద్ దవా, లష్కర్ ఎ తోయిబాల కోసం నిధులు, విరాళాలు సేకరించేవాడు. చాలాకాలంగా నేపాల్ లో మ్యాడ్యూల్ ను ఏర్పాటు చేసుకొని తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం అతను సింధ్ ప్రావిన్స్ లోని బాడిన్ మాట్లి అనే ప్రాంతం నుంచి ఉగ్ర కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడు. ఇక్కడే గుర్తు తెలియని దుండగులు ఇతడిపై కాల్పులకు తెగబడ్డారు. లష్కర్ సంస్థ ఆదేశాల ప్రకారం నేపాల్ లో స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని భారత్ ను టార్గెట్ చేసుకున్నాడు. భారత నిఘా వర్గాలకు ఇతడి గురించిన సమాచారం అందడంతో అక్కడి నుంచి జారుకొని పాక్ కు చేరుకున్నాడు. ఇంటలిజెన్స్ లిస్ట్ లో ఖలీద్ మోస్ట్ వాంటెడ్ గా ఉన్నాడు. మారుపేర్లతో ప్రాంతాలను మారుస్తూ ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించడంలో ఇతను దిట్ట. నేపాల్ లో హిందూ పేరుతో నివసిస్తూ ఉగ్ర కార్యకలాపాలకు తెరతీశాడు. ఎట్టకేలకు ఇతను హతం కావడంతో లష్కర్ కు చెందిన మరో వెన్నెముక విరిగినట్లయ్యిందని ఇంటలిజెన్స్ అధికారులు భావిస్తున్నారు.



## సీఎంకు దత్తాత్రేయ ఆహ్వానం

### తన ఆత్మకథ పుస్తకావిష్కరణకు రావాలని పిలుపు

**కలంజ్యోతి, హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కలిశారు. ఆదివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కూతురు బండారు విజయలక్ష్మి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లో జరిగే తన ఆటోబయోగ్రఫీ తెలుగు వెర్షన్ "ప్రజల కథే నా ఆత్మ కథ" పుస్తకావిష్కరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు శాలువతో సత్కరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా సీఎం సైతం బండారు దత్తాత్రేయను శాలువాతో సత్కరించారు. కాగా, ఇటీవల ఢిల్లీలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ హిందీ వెర్షన్ "జనత కీ కహానీ, మేరీ ఆత్మకథ" విడుదల చేశారు.



## ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### ముస్సిపల్ మాజీ చైర్ పర్సన్ జ్యోతి



**కలంజ్యోతి, జగిత్యాల :** ఈ కార్ట్ ద్వారా యువతకు స్ఫూర్తి ఆధునిక సాంకేతికతను ఈ కార్ట్ ఆప్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కనిపెట్టిన ఈ కార్ట్ యాప్ అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మరింత సత్వర సేవలు అందించవచ్చని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జ్యోతి అన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు భావితరాల విద్యార్థులు మరింత నైపుణ్యంతో ముందుకు వెళ్లాలని జగిత్యాల ఈ కార్ట్ అప్లికేషన్ ఆప్ అందరికీ పనిచేస్తుందన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఈకార్ట్ ఆప్ సక్సెస్ మీట్ కార్యక్రమంలో భాగంగా స్పైస్ కిచెన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో -ఈ కార్ట్ ఫౌండర్ షాజాఖాన్, ఈసీఓ సాయితేజ, కేదార్, అభి మనోజ్ సుబ్బు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## అందుబాటులో జిలుగ విత్తనాలు

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మల్యాల , పోతారం , నూకపల్లి , తక్కల్లపల్లి, డీసీఎంఎస్ మల్యాల , డీసీఎంఎస్ మల్యాల 2 , ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మల్యాలలో పచ్చిరొట్ట విత్తనాలు అయిన జీలుగ విత్తనాలు అందుబాటులో కలవు . 30 కిలోల బ్యాగ్ పూర్తి ధర 4275 కాగా 50 శాతం ప్రభుత్వ రాయితీపై రైతులకు అందచేయడం జరుగుతుంది . కావున కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్ , ఆధార్ కార్డ్ జిరాక్స్ , మొబైల్ నెంబర్ వివరాలతో రైతువేదిక మల్యాల , నూకపల్లి, మానాలలో సంబంధిత ఏఈఓల వద్ద పర్మిట్ పొంది సొసైటీలు, డీసీఎంఎస్ మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలలో జీలుగా విత్తనాలు తీసుకోగలరని , వ్యవసాయ శాఖ అధికారి చంద్రకాంత్ తెలిపారు.



## గ్రామాల్లో హనుమాన్ శోభాయాత్ర

**కలంజ్యోతి, దుగ్గొండి:** మండలంలోని అడవి రంగాపురం గ్రామంలో హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, హనుమాన్ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు హైందవ ధర్మం కాపాడడానికి హిందువులు, యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# దశల వారీగా సమస్యలు పరిష్కారం

### కలెక్టర్ అభిలాష అభినవ్

### పక్షం రోజుల్లో దివ్యనగర్ పార్కు అభివృద్ధి చేయాలి



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్క్, ఓపెన్ జిమ్ స్థలంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పక్షం రోజుల్లో చేపడతామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. దీనిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా 15 రోజుల్లో పార్కు అభివృద్ధి పనులు ప్రారంభం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి జిల్లా కలెక్టర్ దివ్య నగర్ పట్టణంలోని పార్కును ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పార్కు ప్రాంతాన్ని మొత్తం పరిశీలించారు. పార్కులో వాకింగ్ ట్రాక్, వాటర్ ఫౌంటెన్, ఓపెన్ జిమ్, పిల్లల ఆట సామాగ్రి మొత్తాన్ని మరమ్మతులు చేసి పూర్తి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే జూన్ మొదటి వారంలో పార్కులో అవసరమైన అన్ని రకాల మొక్కలను నాటి పచ్చదనంతో కళకళలాడే విధంగా తీర్చేదిద్దాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పార్కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి పార్కులోకి రాత్రి వేళల్లో రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కులో సాయంత్రం వేళల్లో పర్యాటకులు సందర్శించే విధంగా సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కాలనీ తరపున పార్కు పర్యవేక్షణ కోసం వాచ్మెన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కాలనీ తరపున వాచ్మెన్ ను ఏర్పాటు చేస్తామని కాలనీవాసులు హామీ ఇచ్చారు. జూన్ మొదటి వారంలో మళ్లీ వస్తానని అప్పటివరకు తనకు పార్కు పనుల్లో పురోగతి కనిపించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

**కాలనీ సమస్యలపై నివేదిక ఇవ్వండి**

కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు నివేదిక ఇవ్వాలని మున్సిపల్ అధికారుల ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. ప్రధానంగా కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్యపై అంచనాలు తయారు చేసి తనకు అందజేయాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. డ్రైనేజీలో ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని జిల్లా అదనపు కలెక్టర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్, ఇంజనీర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డ్ ఆఫీసర్ లతో పాటు కాలనీ అధ్యక్షులు పురస్తు శంకర్, నాయకులు నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజన్న, జుట్టు లక్మన్, సాయినాథ్, రాందాస్, శ్రీనివాసా చారి, సతీష్ రెడ్డి, కిష్టయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఇస్రో 101వ ప్రయోగం విఫలం!

- మూడో దశలో సాంకేతిక లోపం
- కారణాలు తెలుసుకునేందుకు కమిటీ ఏర్పాటు



**శ్రీహరికోట :** ఇస్రో చేపట్టిన101వ ప్రయోగం పీఎస్ఎల్ వీ (పొలార్ శాటిలైట్ లాంచ్ వెహికిల్) సీ-61 విఫలమైంది. రెండు దశలను అధిగమించినా మూడో దశలో సాంకేతిక లోపం తలెత్తింది. ఆదివారం ఉదయం 5:59 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి రాకెట్ ను ప్రయోగించారు. కౌంట్ డౌన్, మొదటి దశ ఇగ్నిషన్, లిఫ్ట్ఆఫ్, సాలిడ్ మోటార్ పని తీరు సాధారణంగా కొనసాగాయి. ఈ ప్రయోగం ద్వారా ఈవోఎస్-09 భూ పరిశీలన ఉపగ్రహాన్ని 524 కి.మీ. సూర్యసమకాలిక ధ్రువ కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. కాగా ప్రయోగం విఫలానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఇస్రో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలిపారు. నాలుగు గ్రౌండ్లైట్ స్ట్రాప్ఆన్ మోటార్లు, సెంట్రల్ కోర్ అంచనా వేసిన విధంగానే పని చేశాయి. తదనంతరం, గాలితో వెలిగించిన స్ట్రాప్ఆన్ మోటార్లను కూడా ఆన్ చేశారు. రాకెట్ నిర్ణీత కక్ష్యలోనే వెళ్లింది. రెండో దశలోనే అంతా సవ్యంగానే కొనసాగింది. మూడో దశలో ఘన మోటార్ మండించే క్రమంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈవోఎస్-04కంటే అడ్వాన్స్డ్ ఉపగ్రహమే ఈవోఎస్-09. దాని కాలపరిమితి ఐదేళ్లు.

**ఆర్యభట్ట నుంచి నేటివరకూ..**

కాగా, 1975 ఆర్యభట్ట ప్రయోగం, అనంతరం 1980నుంచి శ్రీహరి కోట నుంచి ఉపగ్రహాల ప్రయోగంలో అనేక విజయాలను కొనసాగించింది. ఇస్రో చరిత్రలో పీఎస్ ఎల్ వీ 60 ప్రయోగాలలో 57 విజయవంతమయ్యాయి. మూడు మాత్రం విఫలమయ్యాయి. అదే సమయంలో జీఎస్ఎల్ వీ 16 ప్రయోగాలలు 10 విజయవంతమయ్యాయి. ఆరు విఫలమయ్యాయి. ఎల్ వీఎం 3 ఏడు ప్రయోగాల్లోనూ విజయం సాధించింది. ఎస్ ఎల్ వీ ఒక ప్రయోగం చేపట్టగా విజయవంతమైంది. ఇస్రో సక్సెస్ రేట్ కారణంగా ఎన్నో విదేశాలకు చెందిన ఉపగ్రహాలను కూడా ఇస్రో తోనే ప్రయోగించేలా పలు ఒప్పందాలను కూడా కుదుర్చుకుంటున్నారు. ప్రస్తుతం ఇస్రో అంతర్జాతీయ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టేందుకు అత్యంత చవకైన విధానాలను అవలంభిస్తుండడంతో ఇస్రోవైపు మొగ్గు చూపుతున్నారు. అదే సమయంలో ఇస్రో ఫెయిల్యూర్ రేట్ అత్యంత తక్కువగా ఉండడం కలిసివచ్చే అంశమే. అదే సమయంలో ఇస్రో తన ప్రతి విఫలంపై పూర్తి విశ్లేషణలు చేపడుతూ మరోసారి ఆ తప్పిదాలను పునరావృతం కాకుండా అనేక జాగ్రత్తలు చేపడుతుండడంతో సక్సెస్ రేటు ఎక్కువగా ఉంది. అదే సమయంలో ప్రపంచంలోని ఏ సంస్థ ఇస్రో సక్సెస్ రేటుకు దరిదాపులో లేకపోవడం గమనార్హం.



# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నృత్య కిన్నెర మద్దాలి ఉష గాయత్రీ శిష్య బృందం 'మాతృదేవో భవ' అనే కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శించారు. భమిడి పల్లి నరసింహ మూర్తి సత్య యుగం, కృత యుగం, త్రేతాయుగం , ద్వాపర యుగం మరియు కలియుగం లో మాతృమూర్తుల పార్వతి దేవి, లీలావతి, సీత మాత, యశోద మాత , వకుళ దేవి మాతృ ప్రేమ ని కూచిపూడి నృత్య రీతిలో ఒక రూపకంగా వివరంగా ప్రదర్శించారు. కళాకారులూ సీమాతి వాసవి చౌదరి, రమ్య వేణి, లక్ష్మి శ్రీ, నీరజ, ఆశ్రిత షిండే, యశస్వినీ శ్రీ, తన్మయి, సహస్ర, లక్ష్మి వాత్సల్య, రసజ్ఞ, లాస్య ప్రియా ,సుభి, చేరిష్య, ఇరా , దీక్షిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# దేశాభివృద్ధికి జమిలి అవసరం

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- మోదీ హయాంలోనే సంస్కరణలు
- తరచూ ఎన్నికలతో ఆటంకాలు

**కలంజ్యోతి, హైదరాబాద్ :**దేశాభివృద్ధికి జమిలి అత్యవసరమని, తరచూ ఎన్నికలు నిర్వహిస్తుండడం పురోగతికి ఆటంకం ఏర్పడుతున్నదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' దేశవ్యాప్త అవగాహనలో భాగంగా, హోటల్ కత్రియా లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా.. ఇంకా బ్రిటిష్ వారి విధానాల్ని అవలంబిస్తున్నామన్నారు. దేశంలో ఉన్న వర్తమాన రాజకీయ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా చట్టాల్ని మార్చుకోవాలని ప్రధాని మోదీ చెబుతుంటారని వెల్లడించారు. దానికి అనుగుణంగా కొన్ని మార్చుకున్నాం. కానీ దురదృష్టం ఏంటంటే మార్చే క్రమంలో వాటికి అడ్డంపడే ప్రయత్నం జరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాంట్లో భాగంగానే వన్ నేషన్ , వన్ ఎలక్షన్ సంబంధించి ప్రజల్లో చైతన్య నింపాలనీ , ప్రజల మధ్యకు వెళ్లి ప్రజలను చైతన్యం చేయడానికి ప్రయత్నం చేయాలని ప్రధాని మోడీ చెబుతూ ఉంటారన్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల మీద మేధావుల మీద విశ్లేషకుల మీద ఒత్తిడి తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. ఇది ఒక ప్రజా ఉద్యమంగా మారాలని పిలుపునిచ్చారు.

**తరచూ ఎన్నికలతో అభివృద్ధికి ఆటంకం..**

దేశం, రాష్ట్రంలో తరచూ ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉంటుందన్నారు. ఇది దేశావృద్ధికి విఘాతం కలుగుతుందన్నారు. 2023లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ వెంటనే 2024లో పార్లమెంట్ , ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల పై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయన్నారు. ఆ వెంటనే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు ఇలా ఎప్పుడూ ఎన్నికలు జరిగితే పురోగతి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. దేశంలో చూస్తే జమ్ము కశ్మీర్, మహారాష్ట్ర, ఢిల్లీ ఇలా దశల వారీగా అసెంబ్లీ ఎన్నికలూ జరుగుతుంటాయి. వీటిపై మన దగ్గర చర్చ జరుగుతూనే ఉంటుందన్నారు. దీని వల్ల ఎన్నో పని గంటలు వృధా అవుతున్నాయి. ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి ఇలాంటి పరిస్థితి ఉండదు అని అన్నారు.

**మోదీ హయాంలోనే సంస్కరణలు..**

ప్రధాని మోదీ నాయకత్వంలోనే సంస్కరణలు సాధ్యమవుతాయని కిషన్ రెడ్డి అన్నారు. జీఎస్టీ, 370 ఆర్టికల్, ట్రిపుల్ తలక్ విషయాల్లో అది నిరూపితమైందన్నారు. సీఏఏ, న్యూ క్రిమినల్ యాక్ట్, తీసుకొచ్చింది కూడా మోదీ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా జమిలి ఎన్నికలే శరణ్యం అన్నారు. ఎక్కడో ఒకచోట ఎప్పుడు ఎలక్షన్స్ ఉండడం వల్ల సిబ్బందికి ప్రభుత్వానికి ఇది అభివృద్ధికి అడ్డంకిగా మారిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎప్పుడు పాఠాలు బోధిస్తారన్నారు. తద్వారా ఇటు విద్యార్థులు.. అటు ప్రజాధనం ఇలా అన్ని రకాలుగా నష్టపోవాల్సి వస్తున్నదన్నారు. మేధావులు అన్ని వర్గాలు ఆలోచించాలన్నారు.

## మున్నేరుపాలేరుకు లింక్ కెనాల్ కు

# రూ.162.54కోట్లు విడుదల


### సముద్రంలోకి పోతున్న నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనా ల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేశామన్నారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రా న్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని పేర్కొ న్నారు. దాంతో ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గం లోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీ కరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశిం చిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

# జూన్ 1 నుంచి థియేటర్లు బంద్

## ఎగ్జిబిటర్ల నిర్ణయం

కలంజ్యోతి, హైదరాబాద్ : రెండు తెలుగు రాష్ట్రాల్లోని సినిమా ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించారు. పర్సంటేజ్ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని చెప్పారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో నిర్మాతలు దిల్‌రాజు, సురేశ్‌బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య పర్సంటేజీలపై కొంతకాలంగా చర్చ నడుస్తోంది. కిరాయి రూపంలో సినిమాలను ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్లు అంటుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్టిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన సమావేశంలో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. ఈ మేరకు నిర్మాతలకు లేఖ రాయాలని తీర్మానించారు. గతంలో పర్సంటేజ్ విధానాన్ని మూడు భాగాలుగా విభజిస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారు. పెద్ద, మీడియం సినిమాలకు 2 శాతం నేగోషియేషన్‌తో.. అంటే 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయం తీసుకున్నారు. 30 కోట్లు+ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు మొదటి వారం 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్, రెండో వారం 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్, మూడో వారం 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్, నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్. 10 కోట్ల నుంచి 30 కోట్ల వరకు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు మొదటి వారం 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్, రెండో వారం 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్, మూడో వారం 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్, నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్. 10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు మొదటి వారం 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్, రెండో వారం 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్, మూడో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కి ఉండేది.






Cinema
కలంజ్యోతి
సోమవారం 19.05.2025

# నన్ను నమ్మండి..




టాలీవుడ్ యంగ్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస హిట్స్ సాధిస్తూ దూసుకుపోతుంది. ప్రస్తుతం కుబేర, ది గర్ల్ ఫ్రెండ్ వంటి చిత్రాల్లో నటిస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌స్‌పై ధీరజ్, అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. అయితే విభిన్న ప్రేమ కథతో లేడీ ఓరియెంటెడ్ సినిమాగా రానుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి కొద్ది కాలంగా అప్డేట్ ఇవ్వకపోవడంతో అభిమానులు పలు పోస్టులు పెడుతున్నారు. తాజాగా, రష్మిక ట్విట్టర్ ద్వారా స్పందించింది. 'మేము మిమ్మల్ని వెయిట్ చేస్తున్నామని నాకు తెలుసు. మీ ట్రెండ్ నిజంగా వేరే విషయం.. కానీ నన్ను నమ్మండి. రాహుల్ రవీంద్రన్ మీకు ఉత్తమ అవుట్‌పుట్ ఇవ్వడానికి నిజంగా కృషి చేస్తున్నారు. ఇది చాలా ప్రత్యేకమైన చిత్రాలలో ఒకటి. మనం సాధారణంగా ఎక్కువగా మాట్లాడని విషయాల గురించి మాట్లాడే సినిమా ఇది. స్వచ్ఛమైన పాత్రల ఆధారంగా నడిచే చిత్రం. మేము మీకు ఉత్తమమైనదాన్ని అందించాలనుకుంటున్నామని. మీకు హామీ ఇస్తున్నాము. అది మీకు విలువైనదిగా ఉంటుంది. మీరు మాకు చూపిన ప్రేమకు ధన్యవాదాలు. మేము ప్రక్రియను వేగవంతం చేసి మీకు త్వరలో అప్డేట్ అందిస్తాము' అని రాసుకొచ్చింది. దాంతో ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

